విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మల్లాయిపాలెం లేఅవుట్‌లో పర్యటించిన కలెక్టర్ రాజబాబు

విశాలాంధ్ర-గుడివాడ : మోడల్ ప్రాజెక్టును తలపించేలా గుడివాడ మల్లాయిపాలెం లే-అవుట్ పూర్తిస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి చెందిందని కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు. మంగళవారం గుడివాడ మల్లాయిపాలెం లేఅవుట్‌లో టిడ్కో ఫ్లాట్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ రాజబాబు పరిశీలించారు. అనతరం అయన మాట్లాడుతూ లేఅవుట్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇళ్ల నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. గుడివాడలో అద్భుతమైన మెగా టౌన్ షిప్ నిర్మితమైందన్నారు. పూర్తిస్థాయి మౌలిక వసతులతో 8వేల 9వందల టిడ్కో ఫ్లాట్ల నిర్మాణం పూర్తయిందని, త్వరలో లబ్ధిదారులకు ఫ్లాట్లను అప్పగిస్తామని తెలిపారు. జగనన్న హౌసింగ్ కాలనీలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండడం మంచి విషయమన్నారు. మోడల్ ప్రాజెక్టును తలపించేలా గుడివాడలో మల్లాయిపాలెం లే-అవుట్ అభివృద్ధి చెందడం హర్షనీయమన్నారు. కలెక్టర్ వెంట డ్వామా పిడి గోర్జీ సూర్యనారాయణ, ఆర్డీఓ పద్మావతి, తాసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-మచిలీపట్నం : రహదారి ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ మేడేపల్లి దేవ కుటుంబరావు కుటుంబానికి గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ ద్వారా రాబడిన చెక్కును ఆయన సతీమణి మేరీ కెంపులతకి జిల్లా ఎస్పీ పి.జాషువా జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో, వివిధ ప్రమాదకర పరిస్థితిలో ఎంతోమంది సిబ్బందిని కోల్పోతున్నామని, వారి మరణం పోలీస్ శాఖకు తీరని లోటు అయినప్పటికీ వారి కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలియజేస్తూ, కుటుంబరావు రహదారి ప్రమాదంలో మన వద్ద నుండి దూరమైన, అయిన సేవలు ఎల్లవేళలా మన మదిలో నిలిచిపోతాయని తెలియజేస్తూ, కుటుంబరావు కుటుంబానికి చెక్కు అందజేసి ఏ చిన్న సమస్య ఉన్న నేరుగా సంప్రదించవచ్చని మీకు తోడుగా మేమున్నామని ఆయన భరోసా ఇచ్చారు.

షూటింగ్ బాల్ ఛాంపియన్‌గా గన్నవరం విద్యార్థులు

విశాలాంధ్ర-గన్నవరం : అనంతపురంలో జరిగిన షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కృష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.చందు, ఆర్.తేజేష్ విజయదుందుభి మోగించి కాంశ్యపతకాలను చేజిక్కించుకున్నారని పాఠశాల హెచ్ఎం నిమ్మగడ్డ రవీంధ్ర భవాని మంగళవారం తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించగలిగే విధంగా ఆ విద్యార్థులకు శిక్షణ నిచ్చి ఆ విద్యార్థులు అనంతపురం వెళ్ళేందుకు వాకర్స్ అసోసియేషన్ చంద్రశేఖర్ ద్వారా ఆర్థిక సాయం అందేలా చేసి విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామోపాధ్యాయులు దనాల నాగరాజును ప్రధానోపాధ్యాయిని అభినందించారు.

క్రికెట్ పోటీలు అభినందనీయం : సీఐ

విశాలాంధ్ర-చల్లపల్లి : వేసవి కాలంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని చల్లపల్లి సిఐ భీమేశ్వర రవికుమార్ అన్నారు. మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను రవికుమార్, సర్పంచ్ నందిగం మేరీ రాణీ లు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఎం.కె.పి ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు మలిశెట్టి శ్రీనివాసరావు, శ్రీ సాయి మేఘన చికెన్ సెంటర్ నిర్వాహకులు, ఎంపీటీసీ సభ్యులు కారుమూరి శివ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంటును రవికుమార్ ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల స్థాయిలో నిర్వహించిన పోటీలలో మొదటి రోజైన మంగళవారం విజయవాడకు చెందిన ఎస్.ఎస్.కె క్రికెట్ అకాడమీ, రేపల్లెకు చెందిన ఫైర్ బాల్స్ జట్టులు తలబడ్డాయి. రంగిశెట్టి శ్రీనివాసరావు, మోపిదేవి శివకుమార్‌లు ఎంపైర్‌లుగా వ్యవహరించారు. పోటీలను క్రీడాకారుడు యడ్ల ప్రసాద్ పర్యవేక్షించారు. తొలుత పోటీలను ప్రారంభించిన సిఐ రవికుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ గెలిచిన విజయవాడ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. పోటీలలో పాల్గొనదలచిన జట్లు పేర్లు నమోదు చేసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సిహెచ్ పద్మ, గ్రామ ప్రముఖులు నందిగం అభిషేకరావు, పి.ఇ.టి గరికిపాటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చలివేంద్రం

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ టిన్నులు ప్రత్యేకంగా కొనుగోలు చేసి వేసవిలో ఎండ ప్రభావం నుంచి ఆఫీసుకు వచ్చే ప్రజలకు చల్లని నీరు అందించాలనే ఉద్దేశంతో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని చేతుల మీదగా ప్రారంభించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు, మండల ఈ ఓ పి ఆర్ డి ఎం. నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పామర్రు యూనిట్ తరఫున పెదపారుపూడి మండలంలో ఈ చలివేంద్రం ఏర్పాటుకు అసోసియేషన్ సభ్యుల సహకారముతో ఈ చలివేంద్రమును ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్, సర్పంచులు అప్పికట్ల ఆశాజ్యోతి, నాగదేసి సుబ్రహ్మణ్యం, జువ్వనపూడి రాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 శాతం రాయితీతో ఆప్కో వస్త్రాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాలపై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యస్. రఘునంద ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల కాటన్ చీరలు ఉప్పాడ వేంకటగిరి మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగ దారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షో రూముల ద్వారా అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీఎంకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అధికారం లోకి ఇచ్చిన హామీని నిజం చేస్తూ మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తూ "ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్" ఒక ప్రభుత్వరంగ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని కార్పొరేషన్ పరిధిలోనికి తీసుకునివచ్చి ప్రతీ నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నందుకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

నర్సుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఆంధ్రప్రదేశ్ గవర్న మెంట్ నర్సెస్ అసోసియేషన్ విజయవాడ ఏప్రిల్ 25 ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల దేవి ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ నరసింహంని కలిసి రాష్ట్రంలో నర్సుల ఇబ్బందులు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ రోజ్‌కుమారి, అరుణ, లక్ష్మి తులసి, స్వర్ణలత, పెర్సిలు, స్టాఫ్‌నర్స్ కళ్యాణి, సబ్నా అనుపమ, స్రవంతి, అంజలి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను తరిమి కొట్టడానికి సిద్ధమవ్వాలి

సీపీఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ పాలనలో బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద వాదనలను తరిమి కొట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీపీఐ కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి తాతయ్య పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కోసూరు గ్రామంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన "బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం" ప్రచార భేరి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. మోదీ పాలనతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత, మోదీ అదానీ బాంధవ్యాలు ప్రచారం జోరుగా సాగుతోందని ప్రస్తుతం ప్రధానమంత్రి వీటికి జవాబు చెప్పుకోలేని స్థితిలో కొట్టుమిట్టులాడుతున్నారని పేర్కొన్నారు. ఈ దశలో కేంద్ర ప్రభుత్వం ఆదానీని కాపాడుతూ మరొకవైపు ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపుతో సిబిఐ, ఈడీలను ఉసిగొల్పుతోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేటు సంస్థలకు దోచిపెడుతూ మరొకవైపు మతోన్మాద ఏజెండాను అమలుకు ప్రయత్నం చేయడం ఆ పార్టీ నిరంకుశద్వారానికి దర్పణం పడుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ మతోన్మాదం ప్రభుత్వ విధానాలలో భాగంగా అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, జీఎస్టీతో ప్రజలపై భారాలు మోపటం, ఢిల్లీలో దాడులు, మతమార్పిడులు, దళితులపై దాడులు, అవినీతి రాఫిల్ అదాని కుంభకోణం, రాజ్యాంగంపై దాడి, విదేశాంగ విధానాలతో అమెరికాకి లొంగిపోవడం వంటి విషయాలనే కాకుండా మన రాష్ట్రానికి బీజేపీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకి చెప్పాల్సి ఉందన్నారు. విభజన చట్టంలోని హామీలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నిధులను ఇవ్వకపోవడం అలాంటి కీలక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఇలాంటి విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకపోవడంతో కేంద్రానికి తొత్తుగా మారిందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ విధానాల పట్ల తృప్తికి చెందిన వర్గాల ప్రజలు ఆందోళన వాటపట్టారన్నారు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్కీం వర్కర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు రోడ్డు ఎక్కుతున్నారని అయితే ఈ స్థితిలో రాష్ట్రప్రభుత్వం దురదృష్టకరమైన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిపై ఈ నెల 30 వరకు చేస్తున్న ప్రచార భేరి సమరానికి ప్రజలందరూ కలిసికట్టుగా మద్దతు ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కమిటీ సభ్యులు కోసూరు వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు ఆర్ రఘు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సభ్యులు కోసూరు శాఖ కార్యదర్శి బోరుకాటి నరసింహారాజు, కలయిగుంట శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు దగాని సురేంద్రబాబు, బల్ల సుబ్బారావు, ప్రాజర్ల మేల్ రాజు, కర్రా నందీశ్వర రావు, మట్టా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దెదించి..దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించి దేశాన్ని కాపాడుకుందామని వామపక్ష నేతలు అన్నారు. మొవ్వమండలంలోని కాజా గ్రామంలో మంగళవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో "బిజెపిని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందాం"అనే నినాదంతో ప్రచారభేరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై దేశ సమైక్యత, రాజ్యాంగ విలువల పరిరక్షణ, సమగ్రత, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, రాష్ట్ర అభివృద్ధి, సామాన్య ప్రజల రక్షణే ప్రధాన కర్తవ్యం, కార్పొరేట్ దోపిడీకి చెల్లుచీటీ అందించి ఈసారి జరిగే ఎన్నికలలో బీజేపీని తరిమి కొట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి సలపాలని పిలుపునిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు హోదా నారాయణరావు పర్యవేక్షణలో కొనసాగిన ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, గ్రామ శాఖ కార్యదర్శి నందం వెంకటేశ్వరరావు, చేనేత కార్మికులు కోదాడ కనకదుర్గారావు, చిరందాస్ సత్యనారాయణ, పంచల మోహన్‌రావు, ఈశ్వర ప్రసాద్, నందం నరసింహారావు, కోదాటి వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణ, సీనియర్ కామ్రేడ్ ఆర్.మురహరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌లకు కొమ్ముకాసే బీజేపీని సాగనంపుదాం

విశాలాంధ్ర-విజయవాడ (పెనమలూరు) : దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టటంతో పాటు వారి అక్రమాలకు అండగా నిలుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని సీపీఐ పెనమలూరు నియోజవర్గక సహాయకార్యదర్శి మున్నంగి నరసింహారావు అన్నారు. మోదీ హఠావో! దేశ్ కి బచావో!! నినాదంతో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రచార బేరిలో భాగంగా యనమలకుదురు సెంటర్‌లో స్థానిక పార్టీ శాఖా కార్యదర్శి ఇజ్రాయేల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన బహిరంగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ పోర్టులు, విద్యుత్ సంస్థలు తదితర రంగాలను ప్రైవేటీకరిస్తున్నారని ఆందోళన వక్తం చేశారు. ఆయా సంస్థలను కారు చౌకగా బీజేపీకి అనుకూలంగా ఉండే కొంతమంది అంబాని, అదానిల కార్పొరేటర్ కంపెనీలకు అమ్మి వేస్తూ ప్రభుత్వ రంగాన్ని దివాలా తీస్తున్నారని విమర్శించారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి రూ. 400 ఉన్న గ్యాస్ ధరను 1200 రూపాయలు వరకు పెంచారని, రూ.50 ఉంటే డీజిల్, పెట్రోల్ ధరలను 120 రూపాయలకు పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల మీద పన్నుల భారం మోపుతూ బ్రతకటానికి వీలులేని పరిస్థితులు కల్పిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి రూ.12 లక్షల కోట్ల అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని దివాలా తీసే దశకు తీసుకెళ్లారని ఆరోపించారు. మనరాష్ట్ర ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టి ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్షాలు పోరాటాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కార్యము శివాజీ, కే.కోటేశ్వరరావు, సబ్జా కనకమల్లేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, సీపీఎం నాయకులు షేక్. మీరావలి, త్రిమూర్తులు, మస్తాన్‌వి తదితరులు ప్రసంగించారు.

దేశ సంపదను దోచుకుంటున్న వారికి బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-గుడివాడ : మన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే బీజేపీ, వైసీపీలను గద్దె దించే వరకు పోరాటాలు చేయాలని వామపక్ష నాయకుల పిలుపు నిచ్చారు. మంగళవారం రాత్రి స్థానిక పెద్దఎరికిపాడులోని కమినీటి హాల్ వద్ద ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీ, రాష్ట్రని దొచుకు తింటున్న వైసీపిలను తరిమి కోట్టాలని కోరుతు వామపక్షల అధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్బంగా వామపక్ష నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్.సి.పి రెడ్డి లు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వత గ్యాస్ పెట్రోల్ డీజిల్ పై సస్ రూపంలో 13 లక్షల కోట్లు వసూలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్షనాయకులు, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ ధ్వంసంపై వివాదం

- కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-గన్నవరం : పొలం చుట్టూ ఉన్న పెన్సింగ్‌ను కొందరు దౌర్జన్యంగా ధ్వంసం చేసిన ఘటన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో జరిగింది. బాధితుడు గరిమెళ్ల కేశవరావు గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 10 సంవత్సరాల క్రితం కేశవ రావు పొలం ఆర్ ఎస్. 61/2 18 సెంట్లు రమాదేవి శ్రీదేవి అక్రమించారు. ఈ అంశంపై కేశవరావు ఆ పోలం తనదేనని హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు కేశవరావుకు అనుకూలంగా వచ్చింది. దీంతో కేశవరావు పొలంచుట్టు ఫెన్సింగ్ వేసుకున్నారు. ఆ ఫెన్సింగ్‌ను మంగళవారం కొందరు వ్యక్తులు ధ్వంసం చేయటమే కాకుండా తనపై దాడికి ప్రయత్నించారని కేశవరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యా..... రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ధాన్యం ఎక్కడ బస్తాలు అక్కడే ఉన్నాయని అలాగే మొక్కజొన్న పంట తడిసి కళ్ళాలలోనే వుందని ప్రభుత్వం ముందు రైతులు ఆదుకోవాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు.మంగళవారం వీరంకి గ్రామంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో వున్న సంక్షేమ పథకాలకి మంగళం పాడారని మరల ఆ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే చంద్రబాబు రావాలని దీనికి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలే నడుంబిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కొల్లూరు బాబ్జి తలశిల వెంకట రమణ, కాసాని రాంబాబు, నరేష్, బాబుజీ ఎల్.బాబురావు బోలెం లక్ష్మీనారాయణ పర్వేజ్ డి.వేణు వి.కిషోర్ నాదెండ్ల సుబ్రహ్మణ్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగస్తుడికి ఆర్థికసాయం

రూ.2.25 లక్షలు అందజేత

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటశాల మండలం, పాపవినాశం గ్రామానికి చెందిన నెరుసు ఉమాకాంత్ రెండు కిడ్నీలు పాడయ్యాయి. వైద్యులు కిడ్నీ మార్పిడి చేయటం తప్పనిసరి అని తెలియ చేయగా, కొడుకుని బతికించుకోవడం కోసం అతని తల్లి తన కిడ్నీని దానం చేయటానికి సిద్ధపడింది అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆకిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అవసరమైన ఖర్చు భరించే స్థితిలో లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుండగా ఘంటశాల మండలం తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుత్తికొండ కళ్యాణ్ స్పందించి, తమ ట్రస్ట్ ద్వారా తన శ్రేయోభిలాషులు, మిత్రులు, సోషల్ మీడియా మిత్రులు అందరినీ కలుపుకొని, వారందరి సహాయసహకారాలతో సేకరించిన మొత్తం 2లక్షల, 25 వేల రూపాయలను సాయంగా అందించారు. ఈమొత్తాన్ని కళ్యాణ్ స్వయంగా విజయవాడలోని కేపిటల్ హాస్పిటల్ కి వెళ్లి, చెల్లించటంతో 25 న విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుత్తికొండ కళ్యాణ్కు నేరుసు ఉమాకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గూడూరు-విజయవాడ మూడవ లైన్ పనులు పూర్తిచేయాలి

రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆర్‌విఎన్ఎల్ అధికారులతో డీఆర్ఎం సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజన్‌లో జరుగుతున్న ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల పురోగతిపై ఆర్‌విఎన్ఎల్ అధికారులతో మంగళవారం కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్ఎం శివేంద్ర మోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం గత సంవత్సరం సాధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వారి మద్దతు, అద్భుతమైన పురోగతికి ధన్యవాదాలు. విజయవాడ డివిజన్‌లో ఆర్‌విఎన్ఎల్ ద్వారా గత సంవత్సరం 146.336 కి.మీ కొత్త మూడవ లైన్లు/డబుల్ లైన్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. బ్రాంచ్ లైన్, గూడూరు-విజయవాడ మూడవ లైన్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రయాణీకుల సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాల పనులను పురోగతిని పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గూడూరు-విజయవాడ మూడో లైన్ పనుల్లో భాగంగా కృష్ణా కెనాల్ జంక్షన్, నిడుబ్రోలులో చేపట్టనున్న యార్డు రీమోడలింగ్ పనులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్టేషన్ భవనం, సౌకర్యాలు,ఫూట్ ఓవర్ బ్రిడ్జి ఇన్‌స్టాలేషన్‌లను పూర్తి చేయడంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలన్నారు.వచ్చే ఏడాది నాటికి మొత్తం మూడవ లైన్ పనులను పూర్తి చేయాలని సూచించారు.సెక్షన్‌లో సమయపాలన ప్రభావితం కాకుండా దశలవారీగా నాన్-ఇంటర్‌లాకింగ్ పనులను ప్లాన్ చేసి చేపట్టాలని బ్రాంచ్ అధికారులను ఆదేశించారు.అనంతరం స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై బ్రాంచ్ అధికారులు, ఆర్‌విఎన్ఎల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా చర్చించారు. సమీక్షా సమావేశంలో ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) డి.శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్ (ఆపరేషన్స్), ఆర్‌విఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ మున్నా కుమార్, ఎం. ఉమా శంకర్,బ్రాంచ్ ఆఫీసర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనే ధ్యేయం

ప్రపంచ మలేరియా దినోత్సవంలో డీఎంహెచ్ఓ గీతబాయి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రపంచ మలేరియ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.జి.గీతబాయి, జిల్లా మలేరియా అధికారి బి. రామారావు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి ర్యాలీ కార్యక్రమం. ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్. జిగీతబాయి మాట్లాడుతూ మలేరియాపై అవగాహనా కల్పించి తద్వారా మలేరియా వ్యాధి నిర్మలన చేయుటకు గాను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీన ఈ దినోత్సవం జరుగుతుందని తెలిపారు. నీటి నిల్వలలో దోమలు వృద్ధిచెందును కావున ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవలిసినదిగాతెలిపారు. దోమ కాటు నుండి నివారణకు గాను దోమ తెరలు వాడవలసినదిగా సూచించినారు. జ్వర సంబంధ వ్యాదులకు ప్రతి ఆరోగ్య కేంద్రములో ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారన్నారు. జిల్లా మలేరియా అధికారిబి. రామారావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ట్రైడే వంటి కార్యక్రమాల ద్వార దోమల ద్వార వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ డాక్టర్. శర్మిష్ఠ, ఏ.ఓ. సాంబి రెడ్డి, హెచ్.ఇ. రాజేంద్ర కుమార్, యం.పి. హెచ్.ఇ.ఓ. సుకుమార్, మురళి, మోహనరావు, యం.పి. హెచ్.ఎస్. రాఘవేంద్రరావు, సుభాషిని, ఎ.న్.మ్. ఆశా వర్కర్స్ మొదలగు సిబ్బంది పాల్గున్నారు.

కూచిపూడిలో...

మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. అదేవిధంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ జ్వరాలు, మలేరియా లాంటి మహమ్మారులు వ్యాపించకుండా దోమల నిర్మూలన పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. దోమల ద్వారా సంక్రమించేచికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు కాలా అజార్, ఎల్లో ఫీవర్ తదితర వైరల్ ఫీవర్ లపై జాగ్రత్తగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పిఎస్ రాజు సూచించారు. ఈ నేపద్యంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. ఇదే సందర్భంగా మండవ శ్రీ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో అసిస్టెంట్ మలేరియా అధికారి పి ఎస్ రాజు విద్యార్థిని విద్యార్థులకు మలేరియా లాంటి వైరల్ ఫీవర్, పలు రోగాలపై'వెం ట్రిక్యులాయిజం''మాట్లాడే బొమ్మ' ద్వారా ఉత్యాయపరుస్తూఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారిద్దరితోపాటు ఆయుష్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం భగవాన్, సిహెచ్ఓ డి శంకర్రావు, సూపర్వైజర్, ఏఎన్ఎం ఎం జ్యోతి, హెచ్ ఎం పి.కళ్యాణి, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.వెంకట శ్రీధర్ ఆరోగ్య కార్యకర్త కత్తిక రామాంజనేయులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న
బీజేపీకి పాలించే అర్హత లేదు

-సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : అధికారంలో ఉన్నామనే అహంతో అత్యంత విలువైన మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, పాతరేస్తున్న బీజేపీకి మన దేశాన్ని పాలించే అర్హత లేదని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. జి. కొండూరు మార్కెట్ సెంటర్‌లో మంగళవారం జరిగిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగాంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ 2024లో బీజేపీని తిరిగి మళ్లీ అధికారంలోనికి రానిస్తే దేశం అల్లకల్లోలం అవుతుందన్నారు. కులాల మధ్య, మతాల మధ్య, భాష సంస్కృతుల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని సర్వనాశనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే ప్రమాదాన్ని వివరించి ఎట్టి పరిస్థితులలోనూ ఈసారి బీజేపీని అధికారంలోకి రాకుండా చేయడానికి దేశభక్తులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో సహా అన్ని రంగాలను ఆదాని లాంటి నల్ల కుబేరులకు మోదీ ప్రభుత్వం కట్టబెడుతుందని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జి.కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు జి. రాము, చింతయ్య, నాగరాజు, కృష్ణ, జీవన్, జ్యోతి, వెంకటేశ్వర్ రెడ్డి, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

దుష్ట పాలనను అంతం చేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : దేశ సంపదను నల్లకుబేరులకు కట్టబెడుతూ, ప్రజలపై పన్నుల భారం వేస్తూ దుష్ట పరిపాలన చేస్తున్న బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలకు అంతం పాడాలని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. దేశ్ కి బచావో! మోడీకి హటావో!! నినాదంతో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి 10వ రోజు కొనసాగింది. భవానీపురం బ్యాంక్ సెంటర్ వద్ద ప్రచార భేరి కార్యక్రమాన్ని మంగళవారం కోటేశ్వరరావు ప్రారంభించారు. 40, 41, 42వ డివిజన్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార భేరిలో కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు తూట్లు పోడుస్తున్నారని, ప్రశ్నించే వారిని గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో అదానీ అక్రమ ఆస్తుల అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినందుకు ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు, ఆయన నివాసాన్ని కూడా ఖాళీ చేయించటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు పన్నులు వేయమని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో అవ్వగానే ఇంటి పన్నులు పెంచారని, మోదీ చెప్పారని చెత్త పై పనులు వేశారని విమర్శించారు. ఇంటి పన్నులు ఆకాశాన్ని అంటుతాయని గతంలో చెప్పిన కమ్యూనిస్టులు మాటలు నేడు నిజమయ్యాయని తెలిపారు. పన్నులు భారాలపై పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి రాజధానిగా అమరావతిని కొనసాగిస్తానని చెప్పి అధికారం వచ్చిన తర్వాత మూడు రాజధానులు అంటూ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు ప్రభుత్వాలకు చరమగీతం పాడటం కోసం కమ్యూనిస్టులు చేసే పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎం నగర పశ్చిమ జోన్ కార్యదర్శి బి. సత్తిబాబు మాట్లాడుతూ మన భారత దేశ ఆస్తులను బడా వ్యాపారులకు ధారదత్తం చేసే దద్దమ్మ నరేంద్ర మోడీ ప్రభుత్వమని విమర్శించారు. నిరుద్యోగం, అధిక ధరలు, రైతు, కార్మిక చట్టాలను కాలరాయటంలోనే అభివృద్ధి కనబడుతుందని, ప్రజలు ఎక్కడా అభివృద్ధి చెందలేదన్నారు. బీజేపీ , వైసీపీలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్షాలు చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ప్రకటించాలని కోరారు.

ప్రచార యాత్ర 40, 41, 42 డివిజన్‌ల ఆధ్వర్యంలో భవానీపురం బ్యాంక్ సెంటర్ నుంచి కృష్ణా కరకట్ట, స్వాతి సెంటర్, శివాలయం సెంటర్, చర్చ్ సెంటర్ వరకు, 46, 47 డివిజన్‌ల ఆధ్వర్యంలో సాయిరాం థియేటర్, ఐస్ ఫ్యాక్టరీ, భీములవారి పేట, లంబాడిపేట, మార్కు పేట, అలీ నగర్, టేనర్‌పేట, కెఎల్‌రావు పార్కు, కలరా హాస్పటల్ ప్రాంతాలలో కొనసాగింది. ప్రచార భేరిలో ప్రజానాట్య మండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య, నగర అధ్యక్షులు ఎస్‌కే.నజీర్ అభ్యుదయ గీతాలు ఆలపించి ప్రచార యాత్రలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివ రావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణరావు, తూనం వీరయ్య, బుద్దే రాజా, కే.ఆర్. ఆంజనేయులు, దోనేపూడి సూరిబాబు, ఓర్సు భారతి లంకా గోవిందరాజు, ఎం.సాయికుమార్, బెవర శ్రీనివాసరావు, దుగ్గిరాల సీతారావమ్మ, చింతాడ పార్వతీ, దుర్గాసి రమణమ్మ, డి. పుష్ప, వినుకొండ శ్యాంసన్, కె.శివయ్య, ఆర్.మైకేల్, ఆర్.యాకోబు, ఎస్‌వి.రమణ, కేవీ.భాస్కర, డివి.రమణరావు, కె.వెంకటేశ్వరరావు, సింగరాజు సాంబశివరావు, రాయన గురున్నాధం, డి.రాజు, లంకే సాయి, అయ్యప్ప, అమీర్, సోమేశ్వరరావు, పార్టీ స్థానిక నాయకులు డి.రంగారావు, జోసెఫ్, టి.పూర్ణయ్య, రవి కుమార్, ఎస్‌కే. భాష, ఎస్‌కె.అలీ లంకేశ్వరరావు, సీపీఎం నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, బి.అచేశ్వరావు, శంకర్, కృష్ణారెడ్డి, చౌదరి, గోపిరెడ్డి సూర్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు మండలంలో... వామపక్షాల ప్రచారభేరి

విశాలాంధ్ర-తిరువూరు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ హటావో- దేశ్ బచావో కార్యక్రమం తిరువూరు మండలంలో మంగళవారం విస్తృతంగా నిర్వహించారు. వామపక్షాల నాయకులు అక్కపాలెం, మునుకుళ్ళ, రాజుగూడెం, ఎర్రమాడు, పెద్దవరం గ్రామాల్లో పర్యటించి ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా లు దక్షిణాది రాష్ట్రాల పట్ల అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ, కార్మిక కర్షక వర్గాల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, దొడ్డిదారిన కార్మిక చట్టాల సవరణ, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల రద్దు వంటి ప్రజా వ్యతిరేక విధానాలతో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేకతను కూడ గట్టుకుందని, దక్షిణాది రాష్ట్రాల కు నిధుల కేటాయింపు లో మోడీ అమిత్ షా లు పూర్తిగా వివక్షతను చూపించి, బీజేపీయేతర రాష్ట్రాల అభివృద్ధికి అడ్డుతగులుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిరువూరు మండల కార్యదర్శి ఎన్ వనమాలి, పీ రవి, సీపీఎం నాయకులు ఎం ప్రభాకర రావు, ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

మోదీ ప్రభుత్వం గద్దె

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు పోలవరం జాతీయ ప్రాజెక్టుకి విశాఖపట్నం రైల్వే జోన్కి నిధులు కేటాయించి పూర్తి చేయలేని నరేంద్ర మోదీ వెంటనే గద్దె దిగాలని సీపీఐ ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్ డిమాండ్ చేశారు. మతోన్మాద బీజేపీని సాగానంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం ప్రచార భేరి మండలంలోని కోడూరు మారెపల్లి పోలిశెట్టిపాడు గ్రామాలలో కరపత్రాలు పంచుతూ. గ్రూపు మీటింగుల ద్వారా ప్రజలను ఎడ్యుకేట్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. డేవిడ్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేకుండా దాడులు అత్యాచారాలుచేసి చంపుతున్నారని దళిత గిరిజన స్త్రీలు సామాజిక న్యాయానికి దూరమై మనువాదుల చేతుల్లో క్షణక్షణం ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని జీవిస్తున్నారని ఇటువంటి ఉన్మాదులను ప్రోత్సహిస్తున్న బీజేపీని సాగనంపి మోదీని గద్దె దింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి జె వెంకటేశ్వరరావు పి ఆనందరావు, ఎస్‌కె కరీముల్లా, ఎ అమ్మిరెడ్డి, ఎం మహేష్, ఎం గోపి, పి కృష్ణవేణి, కె జానకి, జె మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రచార భేరి

విశాలాంధ్ర-విజయవాడ : దేశ్ కి బచావో! మోదీకి హఠావో!! బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి బుధవారం 8 గంటలకు ఉప్పలపాటి రామచంద్రరాజు భవన్, చిట్టినగర్ టెన్నల్ వద్ద నుంచి ప్రారంభమవుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 51, 52, 48 డివిజన్‌ల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

28న సీపీఐ-సీపీఎంల బహిరంగ సభ

విశాలాంధ్ర-విజయవాడ : ఏప్రిల్ 14 నుంచి 28వ తేది వరకు బీజేపీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సాగిన ప్రచార భేరి ముగింపు సందర్భంగా 'బహిరంగ సభ' ఈ నెల 28వ తేది శుక్రవారం జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాధ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సాయంత్రం 6 గంటలకు సభ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, పార్టీ శ్రేణులు సకాలంలో ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వంటగ్యాస్ ధరను రూ.500 తగ్గించాలి

మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గ కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : రాజస్థాన్ ప్రభుత్వం ఇస్తున్నట్లు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా 500 రూపాయలకే వంటగ్యాస్ ను సరఫరా చేయాలని మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా నాయకురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అత్యవసరంగా ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.1200లకు పైగా ధరతో సరఫరా చేస్తున్నందువల్ల వినియోగదారులు ఈ ధరను భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల గోడును అర్థం చేసుకొని తక్షణమే గ్యాస్ ధరను తగ్గించాలని, 500 రూపాయలకే గ్యాస్ ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య స్థానిక నాయకులు షేక్ జరీనా, చల్లా పార్వతి, చల్లా కరుణ, వెంకాయమ్మ, సుజాత గేదేమ్మ సామ్రాజ్యం, మల్లేశ్వరి, లక్ష్మీ తిరుపతమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌పై దాడి!

నిర్వాహకులను కొట్టిన నేతలు

మద్యం మత్తులో ఉన్నారనే ఆరోపణలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఒక రెస్టారెంట్‌పై అధికారపార్టీ నేతలు దాడి చేసి, నిర్వాహకులను కొడుతున్న దృశ్యాలు వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వెలుగుచూడటం సంచలనానికి దారి తీసింది. వివరాల్లోకి వెళితే... స్థానిక పుట్రేల రోడ్డులోని అభిరుచి రెస్టారెంట్ యజమానిపై ఒక పట్టణ వైసీపీ నేత, మరికొందరు నేతలు, అనుచరులతో సహా దాడి చేసి, చేయి చేసుకున్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత రెస్టారెంట్ సీసీ కెమెరాల దృశ్యాలను కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించారు. ఈ విషయమై ఎస్ఐ జివివి.సత్యనారాయణను విచారించగా, ఈ ఘటనకు సంబంధించి తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదన్నారు. అభిరుచి రెస్టారెంట్ యజమాని బండ్లమూడి రమేష్‌ను విచారించగా, కొందరు అధికారపార్టీ నేతలు మద్యం మత్తులో తనపై దుర్భాషలాడుతూ దాడి చేసిన విషయం వాస్తవమేనన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేలోగా అదే పార్టీకి చెందిన మరికొందరు నేతలు ఇకపై ఇటువంటి ఘటనలు జరగనివ్వమంటూ హామీ ఇవ్వటంతో విరమించుకున్నానని తెలిపారు.

వీరులపాడు ఎస్ఐగా మహాలక్ష్ముడు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా మహాలక్ష్ముడుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మహాలక్ష్ముడు ప్రస్తుతం మాచవరం పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నాడు. ఇప్పటివరకు పనిచేస్తున్న వీరులపాడు మండల ఎస్సై ఎస్.ఎల్.ఆర్ సోమేశ్వరరావు వి ఆర్ కి వెళ్లనున్నట్లు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు జారి అయ్యాయి.

ప్రజల భాగస్వామ్యంతో మలేరియాను కట్టడి చేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజల భాగస్వామ్యంతో మలేరియాను కట్టడి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా శాఖ ఆధ్వర్యంలో పాత ప్రభుత్వాసుపత్రి వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా నిర్మూలన చర్యలు ప్రతి ఇంటిలో ప్రారంభం కావాలన్నారు. మలేరియా వ్యాది ప్రభలకుండా దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లోని మురికి కాలువల్లో చెత్తాచెదారం నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ వీ.రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, డీడీఎంహెచ్‌వో డాక్టర్ నళినిదేవి, ఎస్సీహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్, డీపీహెచ్‌వో డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి జివిడిఎన్ లీలాకుమార్ ఆదేశాల మేరకు ఆలయ పురోహితులు అర్చకులు వేద పండితులచే ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-వత్సవాయి: మక్కపేటలో కొమరగిరి ట్రస్ట్, చిన్న అవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మక్కపేట శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ లో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 80 మంది కి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా ... వారిలో 11 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేయడం జరిగింది.. వారిని పిన్నమనేని సిద్ధార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్ లో పంపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ప్రతినిధులు కొమరగిరి సవిత, శోభ రుక్మిణి బందారు,డాక్టర్స్ జాహ్నవి, పవన్,పిఆర్వో రాఘవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పురపాలక సంఘ పరిధిలో గల 1, 11, 12, 13, 14 సచివాలయములను మున్సిపల్ కమిషనర్ సిహెచ్.మల్లేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. దీనిలో భాగంగా 12వ సచివాలయాలన్ని సంబందించి కార్యదర్శులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరితో ప్రభుత్వం వారు ఆదేశించిన యూనిఫాం ధరించకుండా విధులకు హాజరు అయినందున షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఇతర ఏ పి సేవ సర్వీసెస్ ప్రగతిని పరిశీలించి ఆయుష్మాన్ భారత్ మరియు ఇటీవల ప్రవేశ పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.12,260 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో నిబందనలు అతిక్రమించిన పలువురికి జరిమానా విదిస్తూ కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామమోహన్‌రావు తీర్పు వెల్లడించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా సర్కిల్-1లో మంగళవారం మొబైల్ కోర్టు నిర్వహించారు. నగర వీధుల్లో జనావాసాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందుల యజమానులు, విచ్చలవిడిగా పశువులను రోడ్లుపైకి వదిలిన వాటి యజమానులపైన, రోడ్లుపై చెత్త వేసే వారిని, ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిని శానిటేషన్ ఇనస్పెక్టర్లు గుర్తించి వారిపై 20 కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా ఆయా కేసులను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావటంతో వారికి రూ.12,260 జరిమాన విదిస్తూ తీర్పు చెప్పారు. మరోసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి 47 రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రావడం లేదని ఏపీ జేఏసీ అమరావతి నాయకులు ఫణి పెర్రాజు అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మలి దశ ఉద్యమంలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఉద్యోగుల నిరసనలకు కార్మిక సంఘాలు మద్దతు పలికాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సీపీఎస్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీతో భేటీ అయి ఇచ్చిన 50 అంశాలపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఈనెల 28న నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఏపి జెఎసి అమరావతి ఎన్టీఆర్ జిల్లా నాయకులు డి.ఈశ్వర్ మాట్లాడుతూ కాంటాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించాలని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.22 ఏళ్ల క్రితం నియమించిన కాంట్రాక్టు ఉద్యోగులు ఇంకా అలానే మిగిలిపోయారని చెప్పారు. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ శీనయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎవరూ కూడా గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఉద్యోగులు ఉన్నారన్నారు. గత నెల రోజులుగా ఉద్యోగులు ఉద్యమంలో చేస్తున్న సరే ప్రభుత్వం లో కదలిక రావడంలేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ప్రస్తుతం ఎంత బకాయిలు ఉన్నావో ప్రభుత్వం చెప్పడం లేదని అన్నారు. ఈ ధర్నాలో జనరల్ సెక్రెటరీ యస్. శ్రీనివాస్,బి రామకృష్ణ, వై శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా నున్న రూరల్ కాపురస్తులైన **కల్లం సుజాత భర్త కల్లం మధుసూధన్‌రెడ్డి** డోర్‌నెం : 9-22 FF-1, సాయి ఎన్‌క్లేవ్ వికాస్ కాలేజీ రోడ్, నున్న విజయవాడ రూరల్‌కు సంబంధించిన **ఇంటి డాక్యుమెంట్ నెం : 1247/2012** ది.20-04-2023తేది నాడు 3 గం.ల సమయంలో నున్న నుండి మాచవరం ఆటోలో బంధువుల ఇంటికి వెళుతుండగా మాచవరం పరిసర ప్రాంతాల్లో పోయినవి. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకు లేదా క్రింది సెల్ నెంబరుకు గాని తెలియపరచగలరు.
9849045916

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ టౌన్ చిట్టినగర్ డోర్‌నెం: 4-4/2-12ఎ, కు కాపురస్తులైన **చింకా శివనాగేశ్వరరావు** గారి కుమారుడు **చింకా రామ్‌ప్రసాద్** గారికి చెందిన **లింకు డాక్యుమెంట్ నెం: 3095/1946 తేది : 26-08-1946 లింకు ఒరిజినల్ విక్రయ దస్తావేజు ది: 24-04-2023** తేది ఉదయం చిట్టినగర్ సర్కిల్ దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపునకు క్యారీబ్యాగ్‌లో వుంచిన దస్తావేజుల బ్యాగు మార్గమధ్యలో జారిపడి పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు గాని లేదా క్రింది ఫోన్ నెంబరుకు **9643545350** తెలియపరచగలరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
O.S.No: 895/2020
Between :
State Bank of Indila R.A.C.P.C S.A.R.wing Vijayawada - **Plaintiff / వాది**
And
Samudrala Anand Prabhakar S/o. SVK Raja Sekhara Rao D.No: 59-8-71F, First Fllor, Vasudha Apartments, PVRao Street Near Bhashyam Public School. Gayatrinagar, Vijayawada
- Defandant/ప్రతివాది

వాది రూ.2,74,015/- ప్రతివాది నుండి రాబట్టుకునే నిమిత్తం పై నెంబరు దావా వేసియున్నారు. కావున ప్రతివాది **ది.04/05/2023వ తేదీన ఉదయం.10.30నిIIలకు** స్వయముగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు కావలయును, లేని యెడల మీ పరోక్షమందు వాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడునని తెలియపరచటమైనది.
// By Court Order//
M.S.KHALID B.com,B.L., Advocate
54-18-39, Road No:1, Radio Colony, ITI College Road, Vijayawada-520008.
Cell No: 9392111319.

దస్తావేజులు పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, శ్రీనివాస నగర్, బ్యాంక్ కాలనీ, రోడ్ నెం.6, ఎస్.జి. ఆర్. నివాస్, ఫ్లాట్ నెం.401, బందారుపల్లి (లేటు) చిన వెంకటేశ్వరరావు గారి కుమారుడు బందారుపల్లి ఫణీ చేసుకొను విన్నపము ఏమనగా... ది.21-04-2023న ఉదయం గం. 11.00 ల సమయంలో నా తండ్రి గారి పేరున గల ది.12-08-1980లో నందిగామ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం.1525/1980 గల దస్తావేజులను మరికొన్ని కాగితములను ఒక కవరులో పెట్టుకుని ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామంలోని మండల రెవెన్యూ ఆఫీసుకు వెళ్ళి అక్కడ పని ముగించుకుని పై తెల్పిన దస్తావేజులు మరికొన్ని కాగితములు గల కవరును తీసుకుని అక్కడ నుండి చెవిటికల్లు సెంటర్‌కు వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజులు గల కవరు పోయినది. మరల తిరిగి వెళ్ళి ఎంత వెదికిననూ దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజులు మరికొన్ని కాగితములు గల కవరు ఎవరికైననూ దొరికిన యెడల పై తెల్పిన అడ్రసు నందు అందజేసి తగిన పారితోషికం పొందగలరు.
బందారుపల్లి ఫణీ, తండ్రి. (లేటు) బందారుపల్లి చిన వెంకటేశ్వరరావు
విజయవాడ. సెల్: **9246486677**

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.329/2018
IN
A.O.P. No.31/2013
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
- D.Hr/Claimant
Vs
1. Syam Karri
2. Balaji Panchakarla
- J.Drs/Respondents
NOTICE TO JDR 1 and JDR-2/ RESPONDENTS
1. Syam Karri, S/o Gopal Rao, D.No. 5-95-1, Prasadampadu, Vijayawada-520001, Krishna District.
2. Balaji Panchakarla, S/o. Ranga Rao, D.No.5-165-B,Ramavarappadu, Vijaya wada Rural, Krishna District.
Take notice that the above Execution Petition filed by the DHR/Clamant praying orders against **JDR -1 and JDR-2.** The same is posted to **28-04-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate at **10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)
V. Praveen Kumar, Advocate
D.NO:#23-7-52, Near Park, Giri Street, Satyanarayanapuram, Vijayawada.
Cell: 7893183533.

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్షయింటు వద్దకు యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ టౌను, బాలాజీనగర్, కృష్ణలంక, కోరా వారి వీధి, డోర్.నెం.61-4-5 కాపురస్తులు జామి పద్మజ, భర్త. శ్రీనివాసరావు గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పెనమలూరు(మం), యనమలకుదురు గ్రామం, కాపురస్తులు ధనేకుల రేణుక గారి వద్ద నుండి ది.16-02-2023న అస్వాధీన విక్రయ అగ్రిమెంటు పొంది సదరు ఆస్తిపై ఋణముకొరకు నాక్షయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తి ధనేకుల రేణుక గారు ది.04-03-2022న విక్రయ దస్తావేజు నెం.2859/2022గా యస్.ఆర్.ఓ. పటమట ద్వారా చ.గ.203.51లు ఖాళీ నివేశన స్థలమును 1) ధనేకుల శివన్నారాయణ @ శ్రీమన్నారాయణ, 2) ధనేకుల వెంకట కృష్ణారావు మరియు 3) రావి ఉదయ్ కిరణ్ గారికి గారి తరపున జి.పి.ఎ. ఏజెంట్ అయిన ధనేకుల వెంకట కృష్ణారావు గార్ల వద్ద నుండి కొనుగోలు చేసి రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్తికి చెందిన క్రయ దారుడైన రావి ఉదయ్‌కిరణ్‌గారికి వారి తాతగారైన రావి మృత్యుంజయ రావు వ్రాసిన వీలునామా నెం.84/2019 ద్వారా వచ్చినదని, సదరు ఆస్తి రావి మృత్యుంజయరావు గారికి వారి పూర్వార్జితంగా వచ్చిందని ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేవని మరియు సదరు ఆస్తికి సంబంధించి పెనమలూరు తహసీల్దారు వారి వద్ద నుండి ఎఫ్.ఎల్.ఆర్. కాపీని పొందియున్నారని అట్టి ఆస్తిని ధనేకుల రేణుక గారు పై విక్రయ దస్తావేజు 2859/2022 ద్వారా పై ముగ్గురు వద్ద నుండి కొనుగోలు చేసియున్నారని అట్టి ఆస్తిని జామి పద్మజ గారు రేణుక గారితో విక్రయ ఖరారుపడి యున్నందున సదరు ఆస్తి పద్మజ గారు అస్వాధీన విక్రయ అగ్రిమెంటు ద్వారా పొంది నాక్షయింటును ఋణంకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై, మంజూరుచేయు ఋణముపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో నిష్పేచీ ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్షయింటు హక్కులను బైండుచేయబడవు.
ఎ-షెడ్యూలు: కృష్ణా డి॥,పటమట సబ్.డి. యిలాకా పెనమలూరు (మం) వై.యస్.ఆర్ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురు గ్రామ రీ.సర్వే నంబర్ 12/1 దాఖలా చ.గ. 203.51లు స్థిరాస్తికి **హద్దులు. తూర్పు:** అ.30లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.36.4లు,**దక్షిణం:**చిగురుపాటి శంకరరావు వగైరాల ఆస్తి, అ.52.10లు, **పడమర:** రావి ఉదయ్ కిరణ్ గారి ఆస్తి కొంత మరియు ధనేకుల చంటి గారి ఆస్తి, అ.32లు, **ఉత్తరం:** ఉయ్యూరు గోపాలరావు గారి ఆస్తి, అ.54.6లు.ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.203.51లు స్థలంలో జాయింటు హక్కునకు రాగల చ.గ.45లు, స్థలమున్నూ.
బి-షెడ్యూలు: పై ఎ-షెడ్యూలు నెంబర్‌లో దాఖలా సదరు మొత్తం స్థలములో ఫ్లోరులో ఒక ఫ్లాటు చొప్పున నిర్మించ బడుచున్న **"రేణుకా నిలయం-2"** అను పేరుగల గృహ సముదాయము సందలి గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాటుకు **హద్దులు. తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:**ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. ఈ హద్దుల మధ్య చ.అ.1620ప్లింత్ ఏరియా యావద్విశిష్టములతో సహా.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987
విజయవాడ-8 తేది: 25-04-2023

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించి, మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపర్‌వైజర్లతో మంగళవారం గూగుల్ కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారినికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిందన్నారు. ఇందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయిలు నిదులు కేటాయించి మౌళిక వసతులు కల్పించినప్పటికీ రోగులకు ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందటంలేదన్నారు. ఇకపై జరిగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఆకస్మిక తనికీలో ఎవరైనా ఆలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవటానికి వెనుకాడబోమన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనితీరుపై వారం రోజులు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. హెల్త్ సెంటర్లలో అవుట్, ఇన్ పేషెంట్ల వివరాలతో పాటు రోగులకు అందించిన వైద్యసేవలు, మందులు పంపిణీ కేసు షీట్లులో తప్పనిసరిగా పొందుపర్చాలన్నారు. కమ్యూనిటీ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా స్నేహపూర్వకమైన వాతావరణంలో పారదర్శకమైన వైద్య సేవలు అందిస్తే ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చినవారవుతారని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్సులో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డాక్టర్ జీ.స్వప్న, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ గ్రూప్ స్వర్ణోత్సవాల వేడుకలను నగరంలోని మన కల్యాణ మండపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉమేష్ జి రేవెంకర్, మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ వైఎస్ చక్రవర్తి, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ హైర్ పర్చేజ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వైవి ఈశ్వరరావు జ్యోతి వెలిగించి గోల్డెన్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉమేష్ జి. రేవెంకర్, మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ వైఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ రవాణా రంగానికి విజయవాడ కేంద్రంగా ఉందని, అందుకే తమ సంస్థ ఈ వేడుకలను ముందుగా నగరంలో నిర్వహించిందని తెలిపారు. శ్రీరామ్ ట్రక్ ఫైనాన్సింగ్‌ను ముందుగా విజయవాడలో ప్రారంభించినట్లు తెలిపారు. కొన్నేళ్లుగా శ్రీరామ్ ఫైనాన్సింగ్ మంచి వృద్ధిని సాధిస్తోందని ఆయన అన్నారు. ప్రస్తుతం కంపెనీకి 3,600 శాఖలు ఉన్నాయని, అందులో 57,000 మంది ఉద్యోగులు పని చేస్తుండగా, సుమారు రూ.1.72 లక్షల కోట్ల ఆస్తులతో ఉన్నాయని చెప్పారు. కస్టమర్ల మద్దతుతో, తన కంపెనీ ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హంజా ఆలీ, వైస్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మల లక్ష్మణస్వామి, ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ (విజయవాడ ఆటో నగర్) గంధం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట): ప్రముఖ రంగస్థల కళాకారులు తిరువాయ పాటి నరసింహా రావు కుమారులు కీ' శె "మణికంఠ 19 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సింగ్ నగర్ లో ఉన్న మాతృ దేవో భవ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా సంస్థ లోని వృద్ధులు మణికంఠ జ్ఞాపకార్థం ,ఆయన ఆత్మ కు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించి,ప్రార్థన చేశారు. కార్యక్రమం లో డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,సొసైటీ కార్యదర్శి కొండా య గుంట రాము, జ్ఞానేంద్ర, దుర్గ,కుమారి,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పిజ్జా హట్ సరికొత్త ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన, విశ్వసనీయమైన పిజ్జా కంపెనీ పిజ్జా హట్ ప్రతి కస్టమర్ మూడ్‌కు అనుగుణంగా రకరకాల రుచులలో పది కొత్త పిజ్జాలను పరిచయం చేయబోతోంది. చీజీ కంఫర్ట్ ఫుడ్ లేదా ఉల్లాసకరమైన స్పైసీ కిక్, ఏదైనా సరే వినియోగదారుల టేస్ట్‌బడ్స్‌ని మాత్రమే కాకుండా వారి మనసుని కూడా సంతృప్తి పరిచేందుకు మెగాస్టార్ సైఫ్ అలీ ఖాన్ ఇంకా షెహనాజ్ గిల్‌లతో చమత్కారభరితమైన "మూడ్ బదలే, పిజ్జా బదలె " ప్రచారం మొదలు పెట్టింది. ఇది మన మూడ్‌లు ఎప్పుడు ఎలా మారుతున్నాయో ఇంకా దానితో పాటు మన తినాలనే కోరిక ఎలా మారుతుందో హైలైట్ చేస్తుంది. ఈ సరికొత్త రేంజ్ భారతదేశంలోని 800 స్టోర్స్‌లో అందుబాటులో ఉంది. కేవలం రూ. 299కే రెండు పర్సనల్ పాన్ పిజ్జాస్ డైన్-ఇన్, టేక్ అవే, హోం డెలివరీ ద్వారా పొందవచ్చు.

బ్యాంకింగ్ ప్రో ప్రారంభించిన ట్రైమ్స్‌ప్రో

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశపు ఉన్నత ఎడ్‌టెక్ వేదిక ట్రైమ్స్‌ప్రో, తన ప్రత్యేక బిఎఫ్ఎస్ఐ ప్రోగ్రామ్ బ్యాంకింగ్ ప్రో-సర్టిఫికేట్ ప్రోగ్రామ్ ఇన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్‌ను ప్రారంభించింది. ఇది పట్టభద్రులను పరిశ్రమ కోసం సిద్ధం చేయుటకు, ఆశించబడే వృత్తినిపుణులుగా చేయుటకు కొత్తతరం సామర్థ్యాలను సన్నద్ధం చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ వారికి ప్రముఖ బీఎఫ్ఎస్ఐ కంపెనీలలో వివిధ పదవులలో ఉద్యోగావకాశాల హామీ ఇస్తుంది. ఈ 10 వారాల ప్రోగ్రామ్ జాతీయ నైపుణ్య వికాస మండలి (ఎన్ఎస్‌డిసి) కింద ఆమోదం పొందింది. ఇందులో 250 గంటలకు పైగా శిక్షణ ఉంటుంది. బీఎఫ్ఎస్ రంగంలో అనేక పదవుల కోసం పట్టభద్రులకు అవకాశాలను అందించుటకు బ్యాంకింగ్ ప్రో రూపొందింది. ఇది అభ్యర్థుల కెరీర్లను మెరుగుపరచుటకు, సుస్థిరమైన అభివృద్ధి సాధించుటకు డొమెయిన్ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.

ఆంధ్రరత్న డా. ప్రభాకర్ ని ఘనంగా సత్కరించిన పోతిరెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్ ఓఎస్డీ, రచయిత అయిన డా. ప్రభాకర్ ని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ సలహాదారు అయిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఘనంగా సత్కరించారు. ఇటీవల అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య డా. ప్రభాకర్ గారిని "ఆంధ్రరత్న" అనే బిరుదు ఇచ్చి సత్కరించింది. ఈ క్రమంలో ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ డాక్టర్. ప్రభాకర్ సేవలను కొనియాడారు. వృత్తి, ప్రవృత్తి రెండింటిని ఏకకాలంలో సమన్వయపరుచుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే అనేక పుస్తకాలు రాసిన ప్రభాకర్ తన రచనలతో మంచి గుర్తింపు పొందిన విషయాన్ని గుర్తు చేశారు. కడప జిల్లా వాసి అయిన డా. ప్రభాకర్ గారు మరిన్ని రచనలు చేసి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని అభిలాషించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ తనకు ఆంధ్రరత్న అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన జీవిత కాలంలో మరిన్ని రచనాలు చేస్తానని చెప్పారు. ఇప్పటికే తన సాహితీ రచనలకు గానూ హెసూర్ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ను, ఇతరులు సాహితీ మిత్ర, విశిష్ట సాహితీ పురస్కారం, తెలుగు రత్న లాంటి బిరుదులు అందించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సలహాదారు ఇందిరా ప్రియదర్శిని, వైఎస్ఆర్ జిల్లా యువజన కార్యదర్శి మెక్షిత్, డా. మార్కారెడ్డి, సంజీవ్ రెడ్డి, ప్రదీప్ ఇతరులు పాల్గొన్నారు.

గూగుల్ టీవీని లాంచ్ చేసిన హయర్

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): హయర్ నుంచి క్యూఎల్ డీ సిరీస్ టీవీని గూగుల్ తో ప్రారంభించినట్లు హయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు సతీష్ ఎన్ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. హయర్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఇండస్ట్రీలో అత్యుత్తమ పిక్చర్ క్వాలిటీతో క్యూఎల్ఈడీ టీవీ విభాగంలోకి ప్రవేశిస్తుందనీ వివరించారు. క్యూఎల్ఎస్ఈడీ టీవీ లాంచ్ సందర్భంగా హయర్ అప్లయెన్సెస్ 'సరికొత్త క్యూఎల్ఈడీ టీవీ సిరీస్ ను ప్రారంభించడంపై మాకు చాలా ఆనందంగా ఉంద న్నారు.

బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇనిషియేటివ్ తన 4వ సీజన్‌లో మొదటి పది మంది విజేతలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వారి వ్యాపారాలను ప్రారంభించేందుకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలను ప్రదానం చేసినట్లు చెప్పారు. బ్రిటానియా మేరీ గోల్డ్ మై స్టార్టప్ ఇనిషియేటివ్ అనేది మహిళలు తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా మారేందుకు, ఉపాధి సృష్టికర్తలుగా, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేలా ప్రోత్సహించే ఒక వేదిక అన్నారు.

30 తేది నుంచి యోగా ఉచిత శిక్షణా తరగతులు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆవరణలోని తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేది నుంచి నెల రోజుల పాటు యోగాలో ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ.నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. స్టేడియం ఆవరణలోనే ప్రతి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయని తెలియజేశారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామంలో శిక్షణ ఇస్తామని వివరించారు. యోగాసనాలు, సూర్యనమస్కారాల సాధన వల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, ప్రాణాయామం చేయడం వల్ల మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. ఉద్యోగ, వ్యాపారాల్లో నిత్యం ఎదురయ్యే ఒత్తిడిని ఈ యోగ సాధన వల్ల అదుపులో ఉంచుకోవచ్చునని వివరించారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30వ తేదిలోగా 80968 47053, 98485 89711 నెంబర్లల్లో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ఎంకే బేగ్, నజ్మ్ బేగం ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఎంఎఎస్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఎర్రకట్ట రాందేవ్ టీస్టాల్ వద్ద మంగళవారం ఈ చలివేంద్రాన్ని ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది చలివేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా కొండ ప్రాంత పేదవారి కోసం ఈ చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ హబీబ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసించే పేదలకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ట్రస్టు ద్వారా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా ఆనందం గా ఉందని చెప్పారు. తెలిపారు, గతంలో మున్సిపల్ కార్పొరేషన్ చలివేంద్రాలను ఏర్పాటు చేసేదని, ఈ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు. అనంతరం బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పశ్చిమ కార్యాలయ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, నూరి, సయ్యద్ జాకీర్ హుస్సేన్, డి. సాయి, యశ్వంత్, అల్తాఫ్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మైలపల్లి రాజు ,కోలగని అశోక్, సయ్యద్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు హిందూ హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల30నుంచి కర్నూల్ లో జరిగే 8వ రాష్ట్ర స్థాయి జూనియర్ రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు కు ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బాలుర జట్టుకు జి.బిక్ష హరి సాయి బాబు, ఎం. లక్ష్మీ నారాయణ, సి హెచ్ సాయి బాబు,బాలికల జట్టుకు జి మోనికా,వి.గీతశ్రీ , కె.వరలక్ష్మి లు ఎంపికయ్యారు.జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కమిటీ కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు,కోశాధికారి జి బాబా విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. వి ఎస్.ప్రసాద్, ఎస్.లక్ష్మీ లు అభినందించారు.

రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా కొంకిమళ్ళ మల్లికార్జున రావు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : రాష్ట్ర బంగారు, వెండి, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా జగ్గయ్యపేటకు చెందిన షరాబు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లికార్జునరావు (మల్లు)ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతూ రాష్ట్ర అసోసియేషన్ పటిష్టానికి కృషి చేయాలని ఆయన నియామక పత్రంలో కోరారు. జగ్గయ్యపేట సంఘం ప్రధాన కార్యదర్శిగా రెండున్నర దశాబ్దాలుగా పనిచేస్తూ జగ్గయ్యపేట పట్టణ ప్రాంత వ్యాపారులకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం లో కీలకపాత్ర పోషిస్తున్న మల్లికార్జున రావు సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ ఈ నియామకం చేపట్టింది. రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శిగా నియమితులైన మల్లికార్జునరావును మాజీ మున్సిపల్ చైర్మన్, సంఘం అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, గౌరవాధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, కోశాధికారి యర్రం శివప్రసాద్, ఉపాధ్యక్షులు కొత్తమాసు మల్లికార్జునరావు, జేఆర్సీ విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీరాం సీతా రామమూర్తి తదితరులు అభినందించారు. జగ్గయ్యపేటలో వ్యాపారుల సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి వాటి పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న మల్లికార్జున రావు సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించు కోవాలనుకోవడం ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పట్టణ బంగారం,వెండి వ్యాపారులు, స్వర్ణకారులు పలువురు మల్లికార్జున రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ జగ్గయ్యపేట షరాబు వర్తక సంఘం వ్యాపారులు అందించిన సహకారం, సంఘం పెద్దలు శ్రీరాం సుబ్బారావు శ్రీరాం రామకృష్ణ, శ్రీరాం సీతారామమూర్తి కొత్తమాసు మల్లికార్జున రావు, యర్రం శివప్రసాద్, జంగాల నాగరాజు తదితరులు అందించిన ప్రోత్సాహంతోనే సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చానని, ఇకపై రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు మరింత పెరిగాయని వ్యాపారుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్.

విశాలాంధ్ర- కంచికచర్ల: రోడ్డు ప్రమా దాలను నివారించడమే లక్ష్యంగా మండలంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. కంచికచర్ల మండలం కీసరలో ద్విచక్ర వాహన దారులకు కంచికచర్ల ఎస్సై సుబ్ర హ్మణ్యం స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా అది చట్టరీత్యా నేరమ న్నారు. వాహనదారులు సరైన అనుమతి పత్రాలు అన్ని కలిగి ఉండాలన్నారు. పిల్లలపై ప్రేమతో ఎంతో మంది తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి పిల్లలను వారే ప్రమాదంలోకి నెడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దనీ తెలిపారు. ప్రమాదమనేది ఏ రూపంలో ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని, తల్లిదండ్రులు అజాగ్రత్త, నిర్లక్ష్యంతో తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. క్షణికానందం కోసం మైనర్లు వాహనాలు నడిపి ప్రమా దాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో ఎక్కువ భాగం మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వాహన దారులకు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

మేడూరు కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని మేడూరు గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ సర్వే, ఈ సేవా సర్వీసులు, బయోమెట్రిక్ హాజర్, పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్ సర్వే పూర్తిచేయాలని, గ్రామ ప్రజలకు ఈ సేవ సర్వీసులు ఇబ్బంది లేకుండా అంది చాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

నేడు తల్లుల ఖాతాల్లో 'జగనన్న వసతి దీవెన'

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 26వ తేదీన జిల్లాలోని 37,806 మంది విద్యార్థులకు జగనన్న వసతి దీవెన పథకం కింది రూ.36.18 కోట్లు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమచేయటం జరుగుతుందని జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని కలెక్టర్, ప్రజాప్రతినిదులు, విద్యార్థులు వారి తల్లితండ్రుల సమక్షంలో బుధవారం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈ ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపుపై 5 శాతం రాయితీకి ఇంకా 5 రోజులే గడువు ఉందని, ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వల్ల నగరాభివృద్ధికి దోహదపడుతుందని, పాత బకాయిలు ఉన్న పన్నులపై వడ్డీని మాఫీ చేసిన ప్రభుత్వం నేడు ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ నెలఖారులోపు ఏక మొత్తంగా ఆస్తి, ఖాళీ స్థల పన్నులు చెల్లింపులపై 5 శాతం రాయితీని ప్రకటించినట్లు తెలిపారు. మరో ఐదు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉన్న ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెలాఖరు వరకూ నగర పాలక సంస్థకు చెందిన నగరంలోని మూడు సర్కిల్స్ కార్యాలయాల్లోని నగదు కౌంటర్లు పని చేస్తాయని, ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆస్తి, నీటి, ఖాళీ స్థలం పన్నులు, డీ అండ్ వో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఇంటి పరిసరాల్లో దోమల పెరుగుదల లేకుండా చూడాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదల లేకుండా ఇంటి పరిసరాల్లోని మురికి కాలువలో చెత్తాచెదారం నిల్వ ఉడా పరిశుభ్రంగా ఉంచాలని సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర శర్మ, లాలగూడలోని సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సురేంద్ర నాయక్ సూచించారు.మంగళవారం విజయవాడ రైల్వే ఆసుపత్రిలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికి నీరు ఎప్పుడూ పారేటట్లు చూడాలని, ఇంటి పరిసరాలలో ఖాళీ టైర్లు, సీసాలు, కొబ్బరి బొండాలు తదితర పరికరాల్లో నీటి నిల్వ ఉండి దోమలు పెరుగుదలకు దోహదం చేస్తాయని పనికిరాని వస్తువులను తొలగించి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటే దోమల పెరుగుదలను అరికట్టవచ్చునన్నారు. మురికినీటి నిల్వలో వారానికి ఒకసారి కిరోసిన్ ఆయిల్ లేదా వాడిన ఇంజన్ ఆయిల్ ను చల్లి దోమలు పుట్టుకను నివారించాలన్నారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్లలో దోమల రిపెల్లెంట్స్, దోమ తెరలు వాడడం, ఇంటి కిటికీలకు మెష్ ఏర్పాటు లాంటి చర్యల ద్వారా దోమ కాటు నుండి రక్షించుకోవచ్చని అన్నారు. మరుగు దొడ్ల బావికి ఏర్పాటు పైపుకు దోమల మాట్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సౌరిబాల,ఎసిఎంఎస్ డాక్టర్ ఎమ్.జైదీప్,అను ఆసుపత్రిలో వైద్యురాలు డాక్టర్ పూజిత,,తదితరులు పాల్గొన్నారు.

మలేరియా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు మరియు జిల్లా పరిషత్ స్కూల్ పిల్లలకు "మలేరియా" పై అవగాహన మరియు దోమల నిర్మూలనకై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజని పిహెచ్ ఎన్ జయలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ సత్యనారాయణ, ఎంపిహెచ్ఎస్ కనకపుడి శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఎస్ లలిత, సరోజినీ, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రక్షణ నిధి

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్సార్సీపీ ప్రభుత్వా నిదేనని, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి అన్నారు. మంగళవారం తిరువూరు 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రక్షణ నిధి వార్డులో పర్యటించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందని కుటుంబాలు ఎక్కడా లేవని, ఇంకా అర్హులై ఉండి, పథకాలు అందని వారికి కూడా సచివాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తిరువూరు పట్టణంలోని ప్రతి వార్డు సచివాలయ పరిధిలో వాలంటీర్ల వద్ద సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం ఉంటుందని పేర్కొన్నారు. నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్ పర్సన్లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి, 17వ వార్డు ఇన్ చార్జ్ జాకీర్ నాయకులు రఫీ, పాపారావు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని మల్లేలలో జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్ మంజూరు కార్యక్రమాన్ని సర్పంచ్ వంగూరి మరియమ్మ మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నుంచి అవసరమైన ఇళ్లకు కుళాయి కనక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్పర్సన్ కలకొండ రవికుమార్, ఎంపీటీసీ పల్లపు లక్ష్మి పాల్గొన్నారు.

ఆదిశంకరాచార్యులు విశ్వబ్రాహ్మణులే...

విశాలాంధ్ర-విజయవాడ : మానవ సేవే నిజమైన మాధవసేవని అద్వైత సిద్ధాంతాన్ని భారతదేశంలో ప్రచారం కల్పించి హిందూ ధర్మపరిరక్షణ చేసిన మహనీయుడు జగద్గురువులు ఆదిశంకరాచార్యులు విశ్వబ్రాహ్మణులని ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి తాడికొండ రాంబాబు అన్నారు. శంరాచార్యుల జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు చిప్పాడ చందు ఆధ్వర్యంలో మంగళవారం చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ మండపం నందు నివాళులు అర్పించి శంకరుల కీర్తి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ గౌరవాధ్యక్షులు శోభన్ బాబు, విశ్వకర్మ పురోహిత పరిషత్ గోవర్ధన శాస్త్రీ,పెంటకిరణ్, ధమర్ సింగ్, ప్రకాష్, కదారు వేంకటేశ్వరరావు తదితర విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.